విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 03, అక్టోబర్ 2023

వైసీపీ పతనం ఆరంభమైంది

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఒక్కరోజు నిరాహార దీక్షలో సోమవారం రాజ మండ్రిలో చేపట్టారు. ఆమెకు మద్దతుగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేసిన నంద్యాల నుండే వైసీపీ పతనం ఆరంభమైందన్నారు. రానున్న రోజుల్లో వైసీపీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. జిల్లాలో విస్తృతంగా తిరిగి టీడీపీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

లోకేష్ దీక్షలోఆళ్లగడ్డ యువ నాయకులు : చంద్ర బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఢిల్లీలో నారా లోకేష్ ఒక్కరోజు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. దీక్షకు మద్దతుగా ఆళ్లగడ్డ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రామ్‌లు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం (ఎఐకెఎస్) జిల్లా సర్వసభ్య సమావేశం స్థానిక జిల్లా సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ ప్రసాద్, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగ నాయుడులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాలో నెలకొన్న కరువు సమస్యలపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కనీస నిర్వహణ కూడా చేయలేని దుర్భర పరిస్థితుల్లో సీమ రైతాంగాన్ని మోసగిస్తోందని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను నాశనం చేస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వం గంగిరెద్దులా తలాడిస్తోందని, రైతులు నష్టాల భారినపడుతుంటే కనీస కార్యాచరణకు కూడా ప్రకటించేందుకు ప్రభుత్వాలు ముందుకు రావడం లేదని విమర్శించారు. రైతు భరోసా కాకుండా ప్రతి రైతు కు పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ.10 వేలు, నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే 90 శాతం సబ్సిడీతో రైతులకు అందించాలన్నారు. కల్తీలేని ఎరువు పురుగుమందులను రైతులకు అందేలాచూడాలని కోరారు. జిల్లా లోని గుండ్రేవుల,సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలను తక్షణమే ప్రారంభించాలన్నారు. ఈనెల 9న గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అన్ని గ్రామ సచివాలయ కేంద్రాల దగ్గర ధర్నా నిర్వహిస్తున్నామని రంగనాయుడు తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, రైతుసంఘం జిల్లా కో-కన్వీనర్ సోమన్న, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, వివిధ మండలాల నుంచి వచ్చిన రైతు సంఘం సభ్యులు, నాయకులు రాముడు,సుంకన్న, మురళి, ఇమ్రాన్, సంజీవ రావు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఫరూక్..'సత్యమేవ జయతే' దీక్ష

విశాలాంధ్ర-నంద్యాల : గాంధీ జయంతి సందర్భంగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబు, రాజమండ్రిలో దీక్ష చేస్తున్న భువనేశ్వరికి మద్దతుగా దీక్ష చేపట్టడం జరిగిందని దీక్షకు ప్రా రంభం ముందు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగిందని పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.ఎం.డి ఫరూక్ పేర్కొన్నారు.దీక్షలో ఫరూక్‌తో పాటు మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్, గోవింద్ నాయుడు మాజీ కౌన్సిలర్ మిద్దె హుస్సేనీ,అమాన్ నాయకులు కూర్చున్నారు.

స్వరాజ్ నగర్‌లో రోడ్లు-డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : స్థానిక ఇందిరానగర్ చర్చి ఎదురుగా ఉన్న స్వరాజ్ నగర్ కాలనీలో రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సీపీఐ తాలూకా కార్య దర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమ వారం కాలనీ రోడ్లను పరిశీలించారు. ఆ ప్రాంతంలో ఇటీవల కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు అవకాశం లేక పోవడంతో నివాసాల్లోకి వస్తున్నాయని అక్కడి ప్రజలు వాపోతున్నారన్నారు. స్వరాజ్ నగర్‌లో నివసిస్తున్న వారిని అడగ్గా మున్సి పాలిటీ అధికారులు తమ కాలనీల్లో సందర్శించిన దాఖలాలు లేవని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ,మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ అధికారులు స్పందించి స్వరాజ్ నగర్ కాలనీలో రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, లేని పక్షంలో పట్టణ సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని శ్రీనివాసులు హెచ్చరించారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

నంద్యాల : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల : జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిషాలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు జాతిపిత మహాత్మాగాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన కృషిని కొనియాడారు.

వెలుగోడు : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల వివక్ష చూపిస్తుందని, వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని జర్నలిస్టులు పేర్కొన్నారు. మండల జర్నలిస్టులు గాంధీ జయంతి సందర్భంగా ఏపీ యూడబ్ల్యూజె ఆధ్వర్యంలో 'సేవ్ జర్నలిజం డే' నిర్వహించారు. గాంధీ నగర్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గుర్తింపు కార్డులతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికి అక్రిడేషన్‌లు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించడానికి ప్రత్యేక చట్టం అమలు చేయాలన్నారు. కరోనాతో మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు వెంటనే ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏపీయూడబ్ల్యూజె జిల్లాకార్యవర్గ సభ్యుడు రఘురాముడు, సుల్తాన్, నజీర్, రాఘవేంద్ర, చంద్రశేఖర్, షాఫిర్, రాజులు పాల్గొన్నారు.

గడివేముల : ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు మేరకు ఏపీడబ్ల్యూజే రాష్ట్ర జిల్లా కమిటీల ఆదేశాల మేరకు సేవ్ జర్నలిజం డే దేశవ్యాప్తంగా చేపట్టారు. అందులో భాగంగా సోమవారం మండల కేంద్రమైన గడివేములలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తమ సమస్యలపై వినతిపత్రం గాంధీ విగ్రహానికిఅందజేశారు.జర్నలిస్టులు సోఫిసాహెబ్, మస్తాన్, మల్లికార్జున, సుబ్బయ్య, మొహమ్మద్ సాలెహ, ప్రసాద్, మహబూబ్‌బాషా, మాభాష, రాజేష్,ముజీఫ్‌లు పాల్గొన్నారు.

డోన్: జర్నలిస్టుల హక్కులను కాపాడాలని ఏపీయూ డబ్ల్యూజే జిల్లా నాయకులు వెంకటరమణ అన్నారు. సోమ వారం డోన్ పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'సేవ్ జర్నలిజం సేవ్ డెమోక్రసీ' కార్యక్రమంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పాత్రికేయులు అనార్, హిట్లర్‌బాబు, మల్లికార్జున, మురళి, శేఖర్, జెర్మీయా, రవి, కళ్యాణ్ కుమార్, మహేష్‌లు పాల్గొన్నారు.

గడివేముల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి సోమవారం ఉప సర్పంచ్ బాలచెన్ని, పంచాయతీ కార్యదర్శి రంగడు పూలమాల వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమరంలో ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణాలర్పించి మనకు స్వాతంత్రాన్ని తీసుకొచ్చారని అలాంటి మహాయోధులను స్ఫూర్తితో నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. గాంధీ దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని నినదించిన మహోన్నత వ్యక్తి గాంధీయేన్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

బనగానపల్లె : రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, జాతీయస్థాయిలో జర్నలిస్టుల అపరి ష్కృత డిమాండ్లను సాధించుకునే కార్యక్రమంలో భాగంగా 'సేవ్ జర్న లిజం డే' కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సోమవారం ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర, జాతీయ నాయకుల పిలుపు మేరకు బనగానపల్లెలో ఏపీయుడబ్ల్యూజే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రామదాసురెడ్డి, మదార్‌ల ఆధ్వర్యంలో ఉదయం ఏపియుడబ్ల్యూజే సభ్యులు సేవ్ జర్నలిజం డే నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరిన జర్నలిస్టులు పోలీస్‌స్టేషన్, పెట్రోల్‌బంక్ కూడలి, ప్రభుత్వ ఆస్పత్రి మీదుగా నంద్యాల రహదారిలోని ఎంపిడిఓ కార్యాలయం చేరుకుని కార్యాలయం ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల వినతిపత్రాన్ని గాంధి విగ్రహనికి అందచేసారు.

పాములపాడు : గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామ స్వరాజ్యానికి గాంధీజీ ఎన్నో కలలు కన్నారని మండల వైసీపీ అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా తుమ్మలూరులో సోమవారం గ్రామ సచివాలయంలో గాంధీజీ జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రామలింగేశ్వరరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రిల జయంతిని పురస్కరించుకొని వారికి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం, తాలూకా ప్రైవేట్ పాఠశాలల సంఘం, రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, మాజీప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దూదేకుల సంఘం ఆధ్వర్యంలో గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు, బాలింతలకు బ్రెడ్లు,పండ్లు అందజేశారు.అలాగే జనసేన నాయకులు మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జాతి నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జనసేన నాయకులు

మహబూబ్ బాషా, వెంకటసుబ్బయ్య, నయమత్ ఖాన్, లోకేష్, సర్ఫద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా : జాతిపిత గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఎంపీపీ సువర్ణమ్మ తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గౌరీ భాయ్, ఏ ఈ బషీర్,ఈసీ నజీర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : మండలంలోని వివిధ గ్రామాల్లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ సెంటరులోని మహాత్ముడి విగ్రహానికి ఆర్యవైశ్య సభాధ్యక్షుడు లక్ష్మణబాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వీరభద్రుడు, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తులసమ్మ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోటయ్య మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారతావనికి మహాత్మా గాంధీ చేసిన సేవలను పలువురు స్మరించుకున్నారు.

పాములపాడులో గాంధీచిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తూ..

జగనన్న కాలనీల పరిశీలన

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో కొణిదెల రోడ్డులో ఉన్నటువంటి జగనన్న కాలనీలను సోమవారం హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య,మున్సిపల్ కమిషనర్ కిషోర్‌లతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన జగనన్న కాలనీల్లో మౌలిక వసతులైనటువంటి మంచినీరు, విద్యుత్, కాలనీలలో రహదారుల ఏర్పాట్లపై ఆరా తీశారు. ఇప్పటికే జగనన్న కాలనీలలో పనులు తుదిదశకు చేరుకున్నట్లు తెలిపారు.ఏవైనా చిన్నచిన్న పనులు ఉన్నట్లయితే వారంలోగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు ఏవైన హౌసింగ్ బిల్లుల పెండింగ్ సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వీరితోపాటు హౌసింగ్ డీఈ సుబ్బారెడ్డి, ఏఈ అరుణ్‌కుమార్, టౌన్‌ప్లానింగ్ అధికారి బాల మద్దయ్య, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - డోన్ : పట్టణంలోని గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు, ఎల్ఐసి ఏజెంట్లు, ఎస్టీయూ నాయకులు, రోటరీ క్లబ్, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు, ఆర్య వైశ్య సోదరుల ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రైల్వేస్టేషన్ రోడ్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వెల్లువిరిసిన ఐకమత్యం: పట్టణంలోని ఆర్యవైశ్యులు ప్రధాన పార్టీల్లో ఉంటూ రాజకీయ వైరంతో బంధువులు సైతం మాట్లాడు కోవడం లేదు. దీంతో ఐకమత్య లోపం లోపించింది. కొంతమంది ఆర్యవైశ్య యువకులు ఎలాగైనా అన్ని పార్టీల్లో ఉన్న వారిని కలపాలని నిర్ణయించుకున్నారు. అందుకు సీనియర్ల సహకారంతో తెలుగుదేశం, వైసీపీలో ప్రధాన పదవులు అనుభవిస్తున్న వారిని సైతం గాంధీ జయంతి రోజు కలిపారు. అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఓం ప్రకాష్, రఘురామ్, రజని కుమార్, నరేంద్ర, హరి, వెంకటేశ్వర్లు, శీను, శశిధర్, మాధవ్‌రావు,సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వడ్లరామాపురంలో...

విశాలాంధ్ర - ఆత్మకూర్ రూరల్: గాంధీ జయంతి పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామ సచివాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మన్నెం బాలస్వామి యాదవ్, సర్పంచ్ యేసు లక్ష్మమ్మ, ఎంపీటీసీ బాలవెంకటస్వామి, సెక్రటరీ బాలనాయక్ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్స్ ఆయాలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధీమార్గం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైలంలో దేవస్థానం పరిపాలన కార్యాలయంలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని పెద్దిరాజు ఆలయ అధికారులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ సత్యం, శాంతి, అహింస అనే ఆయుధాలతో జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపారన్నారు. మన సిద్ధాంతాలతో గాంధీ మహాత్ముడు ప్రతి భారతీయుని హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.గాంధీమార్గం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని తెలిపారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి త్రోబాల్ రోలింగ్ కప్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - నంద్యాల : 7వ జిల్లా స్థాయి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెమోరియల్ టోర్నమెంట్‌ను ఈనెల 28, 29, 30 తేదీల్లో నిర్వహిస్తున్నట్లుగా గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా. పి.దస్తగిరిరెడ్డి సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి స్మారకార్థం స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని పాఠశాల క్రీడా మైదానంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్లు పి.మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి, ఏ.పీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రెసిడెంట్ ఏపీ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మోహన్‌రెడ్డి, నాగరాజు రమణారెడ్డి వివిధ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు. అతిథుల సమక్షంలో జిల్లా స్థాయి త్రోబాల్ టోర్నమెంట్ కరపత్రం ఆవిష్కరించారు.

తేలు కాటుకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర - రుద్రవరం : మండల పరిధిలోని మాచినేనిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తికి తేలు కాటుకు కోలుకోలేక సోమవారం మృతి చెందడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. సోమవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం గ్రామానికి చెందిన బాల సుబ్బన్న కుమారుడు శ్రీనివాసులు పశువుల మేత కోసం కళ్ళంలోకి వెళ్లి పశుగ్రాసాన్నివామి నుంచి తీస్తుండగా తేలుకాటు వేసిందన్నారు. దీంతో తీవ్ర అస్వస్థకు గురి అయ్యాడన్నారు. వెంటనే అతన్ని ప్రభు త్వ వాహనంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారన్నారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తము ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు.అక్కడ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా కోలుకోలేక మృతి చెందడం జరిగిందని వారు తెలిపారు.

రైతుల పట్ల అధికారులు నిర్లక్ష్య దోరణి వీడాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : నియోజకవర్గంలో ఎరువుల బస్తాలు లేక నెల అవుతుందని అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, వ్యవసాయ అధికారులు రైతుల సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణి విడాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు లు అన్నారు.సోమవారం జూపాడుబంగ్లాలో స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలోని 6 మండల కేంద్రాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో నెలరోజులుగా యూరియా బస్తాలు ఒక్కటి కూడా అందుబాటులో లేవన్నారు.దీంతో రైతులు ఎరువులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే వ్యవసాయాధికారులు ఎరువులు అందించ దానికి కృషి చేయాన్నారు. రైతు భరోసా కేంద్రాలు,వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాలు ఎరువులు లేక బోసిపోతున్నాయని ప్రైవేటు దుకాణాల వైపు రైతులు చూస్తున్న ఎరువులు లభించడం లేదని యూరియా లేకపోతే పంటలు ఎలా పండించాలని వారు ప్రశ్నించారు. ఓవక్క సాగునీరు సమయానికి అందక పంటలు ఎండిపోతుంటే ఇప్పుడు ఎరువులు కొరతతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే ఎమ్మెల్యే ఆర్థర్ కలెక్టర్ తో మాట్లాడి ఈ సమస్య పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో రైతులతో కలిసి రైతు భరోసా కేంద్రాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, భాషా తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దాం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల కేంద్ర మైన కోవెలకుంట్ల వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో గాంధీ జయంతి వేడుకలను ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి సీఐ రామానుజులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీఐ గాంధీ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులు, మహిళా మండలి ప్రెసిడెంట్ వందన, తదితరులు పాల్గొన్నారు.

బాబుకు మద్దతుగా ర్యాలీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పిలుపు మేరకు పట్టణంలో మహిళలు రిలే దీక్ష శిబిరం నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టి అంబేడ్కర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవిందా రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, వేణుగోపాల్, సతీష్, మున్న, శ్రీకాంత్, మహిళలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి శనగ విత్తన పంపిణీ

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండలంలోని రైతు సోదరులు ప్రభుత్వంచే 40 శాతం రాయితీతో రైతు కిలో రూ.48.60 పైసలు (క్వింటాలు రూ.4,860లు) చెల్లించి గరిష్టంగా ఐదెకరాల వరకు శనగ విత్తనాన్ని పొందవచ్చుని మండల వ్యవసాయాధికారి నిరంజన్ తెలిపారు.మంగళవారం(నేటి) నుండి అన్ని గ్రామాల్లోని ఆర్బికేల్లో శనగ విత్తనం రాయితీతో పొందడానికి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే విత్తనాలు ఆర్బికేల్లో అందజేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు మీ ఆర్బికేల్లో సంప్రదించాలని ఆయన కోరారు.

పేదల నివాసాలు తొలగించడం దుర్మార్గం

విశాలాంధ్ర - బనగానపల్లి : నంద్యాల పట్టణంలోని బొగ్గులైన్లో నివసించు నిరుపేదల నివాసలాను అకస్మాత్తుగా తొలగించటం చాలాదారుణమని జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కాలింగిరి రాముడు విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ అధికారులు నివాసం కోల్పోయిన ప్రజలకు ఏ విధమైన సహాయ సహకారాలు అందించకపోతే ఆ ప్రజల తరఫున అండగా సీపీఐ పార్టీ, గిరిజన సమైక్య సంఘాలు ఉద్యమాలు చేస్తాయని హెచ్చరించారు.

అనుమానాస్పద స్థితిలో..

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల దగ్గరలోని నంద్యాల రహదారి రైల్వే ట్రాక్‌పై సోమవారం అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతదేహం ఉన్న సంఘటన చోటు చేసుకుంది.వివరాల మేరకు పట్టణంలోని గౌరిపేటకు చెందిన షరీఫ్ కుమారుడు ఇమ్రాన్ (25) ఓ పెట్రోల్ బంకులో పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. అయితే కుటుంబ సభ్యులు హత్య చేసి రైల్వే ట్రాక్ పై వేశారని వారు ఆరోపించారు. హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిం చాడనికి రైల్వే ట్రాక్‌పై వేశారని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. విషయం తెలుసుకున్న నంద్యాల రైల్వే పోలీసులు, ఎస్ఐ అబ్దుల్‌జలీల్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి అనుమానాస్పద స్థితిగా కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల రైల్వే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

కళాకారులు గుర్తింపు కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న రంగస్థలం కళాకారులు నూతన గుర్తింపు కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధ శాఖ అధికారి మల్లికార్జునరావు సోమవారం తెలిపారు.రంగస్థలం కళాకారులందరూ తగిన అర్హత పత్రాలతో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించుకోవాలని రాష్ట్రసమాచార పౌరసంబంధాలశాఖ కమీషనర్ టి.విజయ కుమార్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పర్యాటక,సాంస్కృతిక శాఖ వారు కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు.

కొత్తగుర్తింపు కార్డులు పొందుటకు కమిషనర్ వారు సూచించిన నిబంధనల ప్రకారం పుట్టినతేదీ, చిరునామా, కళారూపాలతో పాటు అనుభవం మొబైల్, ఆధార్‌నెంబర్లు, ఇ-మెయిల్ అడ్రస్ మొదలైన వివరాలను తెలుపుతూ.. సంబంధిత ఆధారాల నకలు ప్రతులను ఈనెల 7వ తేదీ సాయంత్రం లోపు "జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయం నంద్యాలలో సమర్పించా ల్సిందిగా ఆయన పేర్కొన్నారు.

జగన్ ప్రభుత్వంలో పేదలు రోడ్లపై పడ్డారు

విశాలాంధ్ర - నంద్యాల : జగన్ ప్రభుత్వంలో పేదలు రోడ్ల మీద పడ్డారని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డీసీసీ అధ్యక్షులు లక్ష్మీనరసింహ యాదవ్ పేర్కొన్నారు. బొగ్గు లైన్ ప్రాంతంలో 80 ఏళ్ళుగా స్థిర నివాసాలు ఏర్పరచుకొని దినసరి కూలీలుగా పేదలు బ్రతుకు కొనసాగిస్తున్నారని, రహదారుల విస్తరణ పేరు మీద ఇళ్లను కూల్చి మీరు వెళ్లండని చెబితే ఎక్కడికి వెళతారు నిరుపేదలు, అందుకే అధికారులు పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపించకుండా రేకుల షెడ్డు నిర్మాణానికి నష్టపరిహారం చెల్లించకుండా వారి యొక్క గృహాలను తొలగించడం దుర్మార్గమైన చర్య అని, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ పేద ప్రజల గురించి ఆలోచన చేయకుండా వారి స్వప్రయోజనాల కోసం పేదల యొక్క కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలం కేటాయించి ఆ స్థలాలలో రేకుల షెడ్డు నిర్మాణానికి అయ్యే ఖర్చు 2 లక్షల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, మౌలికవసతులు కల్పించిన తరువాత వారి గృహాలను ఖాళీ చేస్తారని, అంతవరకు ఖాళీ చేయరన్నారు. 80 సంవత్సరాల నుంచి లేని సమస్య ఇప్పుడు ఎందుకు ఖాళీ చేస్తున్నారని నిలదీశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు పఠాన్ హబీబ్ ఖాన్ తో పాటు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పందిర్లపల్లెకు అందని ప్రభుత్వ బియ్యం

విశాలాంధ్ర-రుద్రవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇంటి వద్దకు వాహనంలో వేసుకొనివెళ్లి నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు అందించే లక్ష్యానికి తూట్లు పొడిచే విధంగా వాహనదారులు వ్యవహరిస్తున్నారు. మండలపరిధిలోని పందిర్లపల్లె గ్రామస్తులకు 30 రోజులు దాటిన ఇంతవరకు ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యాన్ని వేయలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సోమవారం కాలనీవాసులు మాట్లాడుతూ గతనెల మాకు రావలసిన బియ్యాన్ని నెల దాటినప్పటికీ వాహనదారులు గ్రామానికి రాలేదన్నారు.వాహన దారులను గ్రామానికి ఎందుకు బియ్యం వేయదానికి రాలేదని ప్రశ్నించగా పైనుండి మీకు బియ్యం రాలేదంటూ సాకులు చెబుతూతప్పించుకు తిరుగుతున్నారన్నారు. గ్రామంలో దాదాపు 45 కుటుంబాలు ఉన్నాయన్నారు. మాకురావలసిన బియ్యం మాకు వేయ కుండా వాహనాదారులు అమ్ముకొని సొమ్ము చేసుకుని గ్రామానికి రాకుండా ఉండగా, ప్రశ్నిస్తే మీకు రాలేదంటూ సాకులు చెప్పుకుంటూ తిరుగుతున్నారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతినెల చివరలో వచ్చి బియ్యం మాకు వేసేవారని, సెప్టెంబర్ మాసానికి సంబంధించిన బియ్యాన్ని ఒక్క గింజ కూడా మాకు వేయలేదని అంటున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు విచారించి మాకు వచ్చే బియ్యం మాకు వేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.దీనిపై వీఆర్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పందిర్లపల్లె గ్రామస్తులకు ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం వేయలేదనే విషయం విచారించగా నాకు తెలిసిందని బియ్యం వేయలేదన్న విషయం వాస్తవమేనని, సంబంధిత ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాబు అరెస్ట్ దుర్మార్గపు చర్య

విశాలాంధ్ర - ప్యాపిలి : చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య ని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు, సోమిశెట్టి వెంకటేశ్వర్లులు విమర్శించారు. సోమవారం స్థానిక చెన్నకేశవస్వామి దేవాలయంలో చంద్ర బాబు జైలు నుంచి విడుదల కావాలని టీడీపీ రాష్ట్ర సాధికార కమిటీ అధ్యక్షులు నాగేశ్వరరావు యాదవ్ నిర్వహించిన మాన్య సుక్త యాగంలో పాల్గొన్నారు.

చాగలమర్రి : చివరికి సత్యమేవ జయతే అన్న మహాత్ముని నినాదమే గెలుస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ భాష అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం స్థానిక పార్టీ నాయకులు సత్యమేవ జయతే కార్యక్రమానికి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి పలికారు.

నిర్మాణ కార్మికుల కడుపు కొట్టిన ప్రభుత్వం వైసీపీయే

విశాలాంధ్ర- నందికొట్కూరు : రాష్ట్రంలో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వం ఇసుక మాఫియా కొన సాగిస్తూ సరైన సమయానికి భవన నిర్మాణ కార్మికులకు ఇసుక రాకపోవడంతో వారికి పనులు లేక పోవడంతో వారి కుటుంబాలను వీధిలో పడేటట్టు చేసిన ఈ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డిలు వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం స్థానిక ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం జనసేన, పవన్‌కళ్యాణ్, బాలకృష్ణల అభిమానులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి హాజంయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. అదిచూసి ఓర్వలేక వైయస్ జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల్లో ఓటమి భయంతో, అవినీతిపరుడు రాజ్యమేలుతే, నిజాయితీపరులు జైల్లో ఉంటారన్న నినాదంతో చంద్రబాబు లాంటి విజనరిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి నిర్బంధించడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు ఖాతా రమేష్ రెడ్డి, బండి జయరాజు, జైసూర్య, ఓబుల్‌రెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, అడ్వకేట్ నాగముణి, షకీల్ అహ్మద్, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముత్తు, లాయర్ జాకీర్, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, భవన నిర్మాణ కార్మికులు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ అభిమానులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 03,అక్టోబర్ 2023

కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలి

4న అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు వినతి ప్రతాలు......సీపీఐ, ఏపీ.రైతుసంఘం

విశాలాంధ్ర - కర్నూలు :కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఈనెల 4వ తేదిన అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య,ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాధంలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన పంటలు తీవ్ర వర్షాభావ పరిస్థితులకారణంగా ఎండి పోయాయన్నా రు. రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. గత ఏడాది గిట్టుబా టు ధరలు లేక అప్పుల బాధతో ఇప్పటికే చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని శాసన సభ్యులు ప్రభుత్వం వత్తిడి తీసుకుని రావాలని ఇందులు సీపీఐ, ఏపీ రైతుసంఘం ఆద్వర్యంలో శాసన సభ్యులకు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు.

ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీ.మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దళిత హక్కుల పోరాట నగర సమితి సమావేశం సిఆర్ భవనంలో డిహెచ్పిఎస్ నగర అధ్యక్షుడు బి.కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మునెప్ప, సి.మహేష్‌లు మాట్లాడుతూ ఎస్సీ.ఎస్టీ ప్లాన్ నిధులకు సంబంధించి ప్రతి సంవత్సరం అసెంబ్లీలో బడ్జెట్ నిధులు కేటాయిస్తున్నారు తప్ప వాటిని ఎస్సీ.ఎస్టీల అభివృద్ధికి ఖర్చు చేయకుండా ఇతర నవరత్నాలు సంక్షేమ పథకాల పేరుతో వాటిని మళ్లిస్తూ ఎస్సీ.ఎస్టీల వృద్ధికి సంబంధించి ఎలాంటి ఆర్థికపరమైన చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలు చేయకపోవడం విచారకర మన్నారు, అట్రాసిటీ చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు., ప్రతి దళిత కుటుంబానికి రెండు ఎకరాల భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు, ఎస్సీ.ఎస్టీ అత్యాచార కేసుల్లో 41 సిఆర్పిసి నిబంధనలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేయాలని ,డప్పు ,చర్మ కళాకారుల పెన్షన్ ఐదు వేల రూపాయల వరకు పెంచాలని వారు చెప్పారు.కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి నాగరాజు, డిహెచ్‌పీఎస్ నగర కార్యదర్శి ఎస్ రామచంద్రుడు, నగర సమితి సభ్యులు శేఖర్ శివ నాగరాజు విజయ చంద్రకళ మధు బాలచంద్రుడు మహేష్ అంజి చందు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయి

విశాలాంధ్ర - చిప్పగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాటకమునకు అంతం మొదలైందని ఆలూరి టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు దీక్ష శిబిరము నందు జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి సత్యమేవ జయతే అనే నినాదంతో దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరి టిడిపి ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపులతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి రాజమండ్రి కేంద్ర కారాగారంకు పంపడం జరిగిందని, కడిగిన ముత్యముల నారా చంద్రబాబు నాయుడు బయటికి వస్తారని కోట్ల సుజాతమ్మ జోస్యం చెప్పారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర- పత్తికొండ: కర్నూల్ ను కరువు జిల్లాగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, పెద్ద ఈరన్నలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏపీ రైతు సంఘం ముఖ్యుల సమావేశం హనుమప్ప అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో సరైన వర్షాలు లేక రైతులు సాగు చేసిన ప్రధాన పంటలన్నీ ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో కరువును అంచనా వేసి తక్షణమే కర్నూల్ ను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు పంట పెట్టుబడులకు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలన్నింటినీ పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు ను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఈనెల నాలుగవ తేదీన స్థానిక శాసనసభ్యులకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం నాయకులు పెద్ద ముని, మద్దిలేటి,వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పు సత్యాగ్రహం విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని బిర్లా గేట్ జంక్షన్ నందు సోమవారం కర్నూలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉప్పు సత్యాగ్రహం (దండి మార్చ్) విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, నగర మేయర్ బివై.రామయ్య, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు డా.జె. సుధాకర్, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్. గోపాల్ రెడ్డి, కార్పొరేటర్‌లు శ్రీనివాసరావు, శ్వేతారెడ్డి, 25వ వార్డు, సిత్రా సత్యనారాయణమ్మ, క్రైపా పద్మలత, కార్పొరేటర్ జయలక్ష్మి, 6వ వార్డు కార్పొరేటర్ లినోఫర్, 7వ వార్డు కార్పొరేటర్ జుబేర్, 4వ వార్డు కార్పొరేటర్ అర్షియా పర్వీన్, అదనపు కమీషనర్ రామలింగేశ్వర్, వివిధ సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కు అవార్డు

విశాలాంధ్ర -హొళగుంద : జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ పుల్లయ్య ఇంజనీర్ అసిస్టెంట్ సూర్యప్రకాష్ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ మంజునాథ్ కు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య జిల్లా డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. ఉపాధి హామీ పథకంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కూలీలకు ఉపాధి కల్పించి నందుకు అవార్డు ఇచ్చారని మంజునాథ్ తెలిపారు.అవార్డు పొందడం వల్ల రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు. ఉపాధ్యాయు పథకంలో ముగ్గురికి అవార్డు రావడం పట్ల ఆలూరు క్లస్టర్ ఎపిడి పకీరప్ప ఏపీవో భక్తవత్సలంఫీల్డ్ అసిస్టెంట్లు హర్షం వ్యక్తం చేశారు.

అట్టహాసంగా పశుసంవర్ధక శాఖ పారా వెట్స్ క్రీడోత్సవాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలులోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం జిల్లా చైర్మన్ జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ స్పోర్ట్స్ అట్టహాసంగా నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ బి.సేవా నాయక్, ప్రధాన కార్యదర్శి బి.గోవిందరాజులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎన్జీవోస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.జవహర్ లాల్ ,సిటీ అధ్యక్షులు కే.సి. కాశన్న, కర్నూలు జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అనీష్ లక్ష్మణ్, డాక్టర్ మదన్ మోహన్, సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శాంత, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ పోటీలలో క్రికెట్ లో కర్నూలు జిల్లా జట్టు, వాలీబాల్ లో ఆదోని డివిజన్ షటిల్ లో రామకృష్ణ, రమేష్ బాల్ త్రో అనురాధ,రూప, యం.సి.గంగ, లెమన్, స్పూన్‌లో అనురాధ,సులోచన, మహేశ్వరి,మ్యూజికల్ చైర్స్ లో సుబ్బలక్ష్మి, అనురాధ, ఆదినారాయణమ్మ చెస్ లో యమున,100 మీటర్స్ రన్నింగ్ లో ఆయేశ్వరి,అనురాధ, ఆదినారాయణమ్మ, లాంగ్ జంప్‌లో సతీష్ నాయక్ లు విజేతలుగా నిలిచారు. అంతకుముందు రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ బి.సేవా నాయక్, ప్రధాన కార్యదర్శి బి.గోవిందరాజులు మాట్లాడుతూ ఉద్యోగులు క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతారన్నారు.

సైకో ముఖ్యమంత్రిలో పరివర్తన రావాలి

విశాలాంధ్ర - కర్నూలులీగల్ : సైకో ముఖ్యమంత్రిలో పరివర్తన రావాలని పాణ్యం టీడీపీ ఇన్‌చార్జి గౌరు చరితారెడ్డి అన్నారు. సోమవారం రాజమండ్రి లో నార భువనేశ్వరి చేస్తున్న నిరాహార దీక్షకు సంఘీభావంగా చెన్నమ్మ సర్కిల్ లో మహిళలతో కలిసి దీక్ష చేపట్టిన మాజీ ఎం.ఎల్.ఎ గౌరు చరిత రెడ్డి దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మరియు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరు వెంకట రెడ్డి , నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లేల రాజశేఖర్ .పాణ్యం నియోజకర్గ జనసేన పార్టీ ఇంచార్జి చింతా సురేష్ .,నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే.పార్వతమ్మ రాష్టమహిళ అధ్యక్షురాలు ఝాన్సి, టీడీపీ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సర్వజన వైద్యశాలలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : సర్వజన వైద్యశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఏ.పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ గిరిబాబు కోరారు. సోమవారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఏ.పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం జి.అబ్రహం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ గిరిబాబు హాజరై మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి నందు బెడ్ స్ట్రెంత్ ఆధారంగా ఎఫ్ఎన్ఓ ,ఎం ఎన్ .ఓ లని భర్తీ చేయాలని,నాలుగైదు వార్డ్‌కి ఒకరు ఇవ్వడం వలన పేషెంట్ కి మెరుగైన సౌకర్యం కల్పించలేకపో తున్నారు. ఉద్యోగులు ఎమర్జెన్సీ సమయంలో సత్వరమే లీవులు మంజూరు చేయాలని కోరారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, 12వ పీఆర్సి నందు 36 పర్సెంట్ ఇంటీరియర్ రిలీఫ్ ఇవ్వాలని, జిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు

చేయాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, మహిళా ఉద్యోగులకు జీ ఓ నెం 18 ప్రకారం 5 అదనపు సాధారణ సెలవులు మంజూరు చేయాలని, అప్కాస్ ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలి. వైద్య ఉద్యోగులందరూ సమిష్టిగా ఉండి సమస్యలపై పోరాడాలని, అందరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు. తదుపరి నూతన కార్య వర్గం కమిటీ 14 మంది, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కమిటీ 12 మంది తో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది . గౌరవ అధ్యక్షులు: అబ్రహం, అధ్యక్షుడు: బాలు స్వామి నాయక్ , ఉపాధ్యక్షులు వెంకట ఆదినారాయణ ,సుశీలమ్మ, హరిశ్చంద్ర నాయుడు ఎస్ మల్లికార్జున ,ఏ శేషి రెడ్డి బ్రాంచ్ కార్యదర్శి: కాజా మొహిద్దిన్ సంయుక్త కార్యదర్శి: ఎం రమేష్ , ఎస్ భాగ్యమ్మ ,గీత కళ్యాణి , డి సుందర్ రాజు,కోశాధికారి: సురేష్,గౌరవ సలహాదారుగా ఎస్ మునెప్ప ,కార్యవర్గ సభ్యులు గా ఎస్ సుగుణమ్మ, వి రామేశ్వరమ్మ, ,ఎన్ జయలక్ష్మి ,ఎస్ మల్లికార్జున, టి.రాముడు ,డి మంగమ్మ , యు మల్లికార్జున , బి పరశురాముడు పి రేణుక దేవి జి పద్మావతి లక్ష్మీకాంత, వెంకటగిరిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

మౌన ప్రదర్శన, గాంధీ విగ్రహానికి వినతి పత్రం.. ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : భారత రాజ్యాంగంలో నాలుగవ స్తంభంగా ఉన్న మీడియా పట్ల, మీడియాలో పని చేసే జర్నలిస్టుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శీతకన్ను ప్రదర్శిస్తున్నాయని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కే.నాగరాజు,ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి అంజి, ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు భాష్యం మధు, శివరాజ్ కుమార్, వెంకటేష్, సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ హరికిషన్, శ్రీనాథ్ రెడ్డి ఆరోపించారు. ఐజేయూ పిలుపు మేరకు కర్నూలు నగరంలో సేవ్ జర్నలిజం డే కార్యక్రమంలో భాగంగా మీడియా రూం నుంచి గాంధీ విగ్రహం వరకు నోటికి నల్ల రిబ్బన్లు ధరించి మౌన ప్రదర్శన చేశారు. అలాగే గాంధీ విగ్రహం ముందు నిరసన చేసి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ.. దేశంలో మీడియా రంగంలో ఇటీవల చోటుచేసుకున్న పెట్టుబడులు, యాజమాన్యాల మార్పులు, మీడియాపై పెరిగిన ఆధిపత్య కేంద్రీకరణ, ఉద్యోగాలకోత, పని పరిస్థితులలో మార్పులు, తగ్గిపోతున్న సంపాదక స్వేచ్ఛ, వర్కింగ్ జర్నలిస్ట్ చట్టం రద్దు, వేజ్ బోర్డు రద్దు, ప్రమాదకరంగా తయారైన వృత్తి, పెరుగుతున్న దాడులు వంటి అంశాలు జర్నలిస్టులను ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. సోషల్ మీడియా విస్తరణ తెచ్చిన కొత్త సవాళ్ళు ముందుకు వచ్చాయన్నారు. జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేక చట్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు రైల్వేలో గతంలో ఉన్న ప్రయాణ రాయితీని పునరుద్ధరించాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వ పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన జర్నలిస్టులు అక్రిడిటేషన్ పొందలేకపోయారన్నారు. హెల్త్ కార్డుల పరిస్థితి కూడా అధ్వాన్నంగా తయారైందన్నారు. గతంలో ఉన్న ప్రమాద భీమా పథకం పూర్తిగా అటకెక్కిందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కోసం ప్రత్యేక పథకం తీసుకువస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ ఇప్పటి వరకు నెరవేరలేదు. కరోనాతో మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు ఆదుకోవడంతో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. అలాగే జర్నలిస్టులపై పలు జిల్లాల్లో దాడులు పెరిగి పోతున్నాయన్నారు. సమస్యలను పలుమార్లు పాలకుల దృష్టికి తీసుకువవచ్చినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన లు మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, స్టాఫ్ రిపోర్టర్లు మస్తాన్, శ్రీరామ్ నాయక్, శీను, భాస్కర్, రాజశేఖర్, హనుమంతు, రంగ, సుధ, గంగాధర్, రామ్మోహన్, కిరణ్, రమేష్, నాగేష్, శేఖర్, ఫోటో గ్రాఫర్లు అంజి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పత్తికొండ : నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో జాతిపిత మహాత్మా గాంధీ 154 వజయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, పెద్ద ఈరన్న లు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే నాలుగు స్తంభాల మండపం దగ్గర ఉన్న గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు, జూనియర్ సివిల్ కోర్టుఆవరణంలో జూనియర్ సివిల్ జడ్జ్‌దివ్య, శాంతి టాలెంట్ హై స్కూల్ లో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మిఆద్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో గాంధీజీ చేపట్టిన పోరాటం ఆదర్శనీయమన్నారు. జాతిపిత గాంధీజీఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వై.రామేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో కలెక్టరేట్ నందు ఉన్న మహాత్మాగాంధీ విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిచారు.కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డిమౌర్య, నగర మేయర్ బివై.రామయ్య, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ మధుసూధన్ రావు, 44వ వార్డు కార్పొరేటర్ శ్వేతారెడ్డి మున్సిపల్ ఇంజనీర్ శేషసాయి, డిఈ రవిప్రకాష్ నాయుడు వి.సుమంత్ చౌదరి, పి.ఈశ్వరయ్య, సెక్రెటరీ, షేక్ పర్వీన్ జబీనా, ఉపాధ్యక్షురాలు, కర్నూలు నగరపాలక సంస్థ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబసభ్యులకు ప్రభుత్వం నుండి మంజూరైన సిఎం సహాయనిధి రూ. 8లక్షల చెక్కులను సోమవారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసినకార్యక్రమంలో ఎమ్మెల్యే కె. శ్రీదేవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగావెల్దుర్తి పట్టణానికి చెందిన బోయదేవేంద్ర, అనకాల గిడ్డయ్య,సారెడ్డి వెంకటసుబ్బరెడ్డి, క్రిష్ణగిరి మండలం, గుండ్లమల్లాపురం గ్రామానికిచెందిన లు ధియాలు ప్రమాద, అనారోగ్య కారణాలతో మృతి చెందారు. దీంతోసిఎం సహాయ నిధికింద మంజూరైన ఒక్కొక్క బాదిత కుటుంబ సభ్యులకురూ. 2లక్షల చొప్పున రూ.8లక్షల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి, ఎమ్మెల్యేకె.శ్రీదేవి కు బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ రవిరెడ్డి,జడ్పిటిసిసుంకన్న,పట్టణఅధ్యక్షులు వెంకట్ నాయుడు, పోతుగల్లు వైయస్ఆర్పార్టీనాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.